MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



GHMC hmda Growing Global TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 22-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## పేదల ఇల్లు కూల్చడం ఆగాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలి

- మాజీ మంత్రి హరీష్‌రావు



**గండిపేట(క్రైం మిర్రర్):** పేదల ఇల్లు కూల్చడం ఆగాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. మనకి నయా నరకాసురుడు వచ్చాడు రేవంత్‌రెడ్డి అని నరకాసురుని పీడ విరగడైనప్పుడే తెలంగాణకు నిజమైన దీపావళి అన్నారు. కంటికి రెప్పలా కాపాడాల్సిన ప్రభుత్వం కంటికి కునుకుల లేకుండా చేస్తుందన్నారు. బడా పారిశ్రామికవేత్తల కోసం పేదల బతుకులు

మిగతా 6లో

## ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండే ఒకే ఒక్కడు పోలీస్

- పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేము
- పండుగలను సైతం త్యాగం చేసి ప్రజల కోసం పనిచేసేది పోలీసులే
- కరోనా సమయంలో ప్రజలకు పోలీసు చేసిన సేవలను మరువలేము
- నిరంతరం సూర్యునిలా రక్షిస్తున్న పోలీసులను గౌరవించడం మనందరి బాధ్యత


4లో



## కేటుగాళ్లకే కేటుగాడు

- ఏటీఎం సెంటర్ల వద్ద అమాయకులనే టార్గెట్ గా ఎంచుకున్న కిలాడి
- ఏటీఎం సెంటర్ల వద్ద దృష్టి మళ్ళించి డబ్బులు కాజేస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకున్న ఆదిభట్ల పోలీసులు
- ఏటీఎంలలో డబ్బులు డ్రా చేయడానికి వచ్చిన అమాయక ప్రజలే తన టార్గెట్
- నెరస్థుడి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన ఆదిభట్ల పోలీసులు
- మీడియాసమావేశంలో వివరాలు వెల్లడించిన మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి

2లో



### హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ:

## అద్భుతమైన సేవలు, అనూహ్యమైన ప్రగతి

- వేగవంతంగా బిల్డింగ్, లేఔట్ ల అనుమతులు
- రికార్డు స్థాయిలో రూ.1225 కోట్ల ఆదాయం
- గత ఏడాది తో పోలిస్తే 137 శాతం పెరిగిన అనుమతులు
- ఈ ఏడాది మొదటి 9 నెలలలోనే 88 లక్షల చ.మీ కు పైగా బిల్ట్ అప్ ఏరియా కి అనుమతి
- ఫైళ్ళ పరిష్కారానికి నిరంతర పర్యవేక్షణ

2లో



## ఆనందోత్సవాల మధ్య దీపావళి పండుగ

- మోతమోగిన టపాసుల మోత

**మంచిర్యాల** దీపావళి పండుగను సోమవారం ఆనందోత్సవాల మధ్య ప్రజలు,వ్యాపారస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచె పట్టణంలో పండుగ వాతావరణం చోటు చేసుకున్నది. పట్టణంలోని కాలేజి రోడ్డులో గల గోదావరి నదికి వెళ్లి పుణ్య స్నానాలు ఆచరించారు. మంచిర్యాల పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా ఈ గోదావరి నదికి వచ్చి పుణ్య స్థానాలు చేశారు. ఇటీవల వరకు మంచిర్యాల ఒడ్డు వరకు గలగల పారిన గోదావరి లో ప్రస్తుతం నేటి మట్టం తగ్గింది. అయినా భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఒడ్డు ముందు నుంచి ఒక అర కిలోమీటర్ దూరంలో నీరు మోకాళ్ళ లోతు వరకు గల గల పారుతుండడంతో కుటుంబ సభ్యులతో కలిసి అందులో స్నానమాచరించారు. అనంతరం అక్కడ మహిళలు శివలింగాన్ని ఇసుకతో ఏర్పాటు చేసుకొని పూజలు చేశారు. అక్కడినుంచి ఇళ్లకు తరలి వెళ్లారు. ఇక పట్టణంలోని మార్కెట్ ఏరియా, వెంకటేశ్వర్ థియేటర్ చౌరస్తా, ముకరం చౌరస్తా, కూరగాయల మార్కెట్ ఏరియా తదితర ప్రాంతాల్లో గల వ్యాపార సముదాయాల ముందు అరటి చెట్లను అలాగే పాల పొరుకతో అలంకరించి వాటి ముందు దీపాలను పెట్టి అందగా అలకరించారు . పూజలు చేశారు. సాయంత్రం ఐదు గంటల నుంచి లక్ష్మీ పూజలను ప్రారంభించగా, అలాగే కొంతమంది ఇళ్లలో నోములు ఉన్నవారు కేదారేశ్వర వ్రతాన్ని నోచుకున్నారు. ఇక ఆరు గంటల నుంచి టపాకాయల మోత ప్రారంభమైంది. అర్ధరాత్రి వరకు లక్ష్మీ బాంబులు, అన్రేడ్ షేర్ వాల టపాకాయలు, చిచ్చు బుడ్లు, ఇతర మాతాబులు, చిన్నా పెద్దా మహిళలు కాకర కాకర పుల్లలతో కాలుస్తూ ఆనందంగా సంతోషంగా పండుగను జరుపుకున్నారు. గోదావరి రోడ్డు వెళ్లే దారిలో తాత్కాలిక టపాసులు అమ్మే దుకాణాలు ఏర్పాటు చేశారు.

## పాత మంచిర్యాల లో గ్లోబల్ అయోడిన్ లోప వ్యాధుల నివారణ దినోత్సవం - 2025

**మంచిర్యాల :** మంచిర్యాల పట్టణం లో మంగళవారం "గ్లోబల్ అయోడిన్ డిఫిషెన్సీ డిసార్డర్స్ ప్రివెన్షన్ డే %-% 2025"ను పురస్కరించుకుని, పాత మంచిర్యాల ప్వర్ ప్రైమరీ స్కూల్ ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ శివప్రతాప్, మెడికల్ ఆఫీసర్, డాక్టర్ స్నేహిత, మెడికల్ ఆఫీసర్, యూపీహెచ్సీ సిబ్బంది మరియు ఏఎన్ఎం లు పాల్గొన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ స్వామి ఎచ్ఈఓ, ఇతర ఆరోగ్య సిబ్బంది అయోడైన్ ఉప్పు పరీక్షా కిట్ (సాల్ట్ టెస్టింగ్ కిట్ ) ద్వారా ఉప్పులో అయోడిన్ ఉనికిని ప్రజలకు ప్రదర్శించారు. ప్రజలకు అయోడిన్ లోపం వల్ల కలిగే వ్యాధులు, గోయిటర్, మానసిక అభివృద్ధి లోపం వంటి సమస్యలను నివారించడానికి అయోడైన్ కలిగిన ఉప్పు వాడకం అత్యంత అవసరమని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు .

# కేటుగాళ్లకే కేటుగాడు

**మహేశ్వరం ప్రతినిధి ( క్రైమ్ మిర్రర్):** రాచకొండ హైదరాబాద్ సైదరాబాద్ ,కమిషనర్ రేట్ లతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో కూడా వివిధ ప్రాంతాల్లో ఉన్న ఏటీఎం సెంటర్లలో అమాయక ప్రజలను మోసం చేస్తూ డబ్బులు డ్రా చేయకుండానే కార్డ్ పని చేయడం లేదంటు తన వెంట తెచ్చుకున్న కార్డులను మార్చి ,తారుమారు చేసి ఇస్తాడు.పూర్తి వివరాలను వెల్లడించిన మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి.అతని వద్ద నుండి 6,31,000 నగదు,ఒక్క సెల్ ఫోన్,వివిధ బ్యాంక్ లకు చెందిన 23 ఏ టి యం కార్డులు,ఒక్క బ్రేజ కారు స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ కమిషనరేట్ ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తుర్కయాంజాల్ లోని యూనియన్ బ్యాంకు, ఎస్ బి ఐ బ్యాంక్ ఏటీఎం వద్ద డబ్బుల ను డ్రా చేయడం కోసం వచ్చిన వారి వెనుకాల ఉంటూ పాస్ వార్డులను తెలుసుకొని అమాయక ప్రజలను మీకు డబ్బులను నేను డ్రా చేసి ఇస్తానని చెప్పి నమ్మించి సుధను బోయిన వెంకటేష్ వద్ద ఉన్న కార్డులను తారుమారు చేసి ఇస్తాడు. ఏటీఎం సెంటర్ల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని విచారించగా పూర్తి వివరాలను తెలిపిన కేటుగాడు. మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి మాట్లాడుతూ పలు ఏటీఎం సెంటర్లను టార్గెట్ చేస్తూ ఒంటిరిగా ఏటీఎం కు వచ్చే అమాయక ప్రజలను టార్గెట్ చేస్తూ సూర్యాపేట జిల్లా కు చెందిన సుద్దబోయిన వెంకటేష్ ఏ టీ యం డబ్బులు డ్రా చేయడం కోసం వచ్చే అమాయక ప్రజలను టార్గెట్ చేస్థాడు. ఏటీఎం కు వచ్చి డబ్బులు డ్రా చేసే వారి వెనుకాల



ఉంటూ పాస్ వార్డ్ తెలుసుకొని, డబ్బులు నేను డ్రా చేసి ఇస్తానని చెప్పి తనవెంట తెచ్చుకున్న కార్డ్ లను తారుమారు చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్న కేటుగాన్ని ఆదిభట్ల పోలీసులు పట్టుకొని విచారించగా అతడి వద్ద ఆరు లక్షల ముప్పై ఒక్కవేల రూపాయలు, వివిధ బ్యాంకులకు చెందిన 23 , ఏటీఎం కార్డ్ లు, సెల్ ఫోన్ కార్ ను స్వాధీనం చేసుకున్నారు. అతడు రాష్ట్రంలో పలు ప్రాంతాలైన సూర్యాపేట,ఖమ్మం 26 కేసులు నమోదు కాబడ్డాయి. 2021 నుండి 27 కేసులు నమోదు అయ్యాయి. ఏటీఎం సెంటర్ల వద్ద వృద్ధులు, నిరక్షరాస్యత గల వ్యక్తులను టార్గెట్ చేస్తూ వారి దృష్టి మరలించి డబ్బులను డ్రా చేస్తూ నేరాలకు పాల్పడుతూ ఉంటాడని మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి తెలిపారు. గతంలో పలు మార్లు అరెస్ట్ అయిన తీరు మారకపోవడంతో పీడీ ఆక్ట్ కు పెట్టడం జరిగిందని తెలిపారు. మరల ఏ టి ఏం సెంటర్ ల వద్ద అనుమాస్పదంగా తిరుగుతున్న నిదింతుడిని అదుపులోకి తీసుకొని విచారణ జరిపి మంగళ వారం రిమాండ్ కు తరలించడం జరిగిందని డిసిపి సునీతా రెడ్డి తెలిపారు.

## హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ:

# అద్భుతమైన సేవలు, అనూహ్యమైన ప్రగతి

**హైదరాబాద్, అక్టోబర్ 21(క్రైమ్ మిర్రర్):** నగరం నలుమూలల విస్తృత అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న హెచ్ఎండిఏ అనూహ్యమైన ప్రగతి సాధిస్తూ, వేగవంతమైన పనితీరుతో ముందూ దూసుకుపోతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అనుగుణంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఎ) భవనాలు, బహుళ అంతస్తుల భవనాలు, ఇళ్ల లేఔట్ లు, విల్లా లేఔట్ ల అనుమతులలో గణనీయమైన ఫలితాలు సాధిస్తోంది. గత సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలలలోనే అనుమతుల మంజూరు విషయంలో కానీ, ఆదాయం విషయంలో కానీ అద్భుతమైన పనితీరును ప్రదర్శించి ప్రజల మన్ననలు అందుకుంటోంది. హెచ్ఎండిఎ ప్రస్థానంలో ప్రధానమైన అంశం నిర్దిష్ట కాలపరిమితిలో దరఖాస్తుల పరిష్కారం. ఈ ఏడాది దీనిలో గొప్ప ప్రగతిని సాధించింది. 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు మాత్రమే చూస్తే: మొత్తం ఈ తొమ్మిది నెలల్లో 5,499 దరఖస్తులు వస్తే 6,079 దరఖాస్తులు పరిష్కరించడం జరిగింది. ఇది 2024లోని మొదటి తొమ్మిది నెలల తో పోలిస్తే 49 శాతం, 2023 తో పోలిస్తే 36 శాతం అధికం. భవన అనుమతుల కోసం మొత్తం 2,961 దరఖాస్తులు వచ్చాయి. వీటి సంఖ్య 2024తో పోలిస్తే 18 శాతం, 2023తో పోలిస్తే 8 శాతం పెరిగాయి. వాటిలో 2,904 పరిష్కారం అయ్యాయి. అంటే 98 శాతానికి పైగా పరిష్కారం అయ్యాయి. (2024తో పోలిస్తే 47 శాతం, 2023తో పోలిస్తే 26 శాతం బిల్డింగ్ అనుమతులు పెరిగాయి). మొత్తం ఈ దరఖాస్తుల ద్వారా 88.15 లక్షల చదరపు మీటర్లకు పైగా బిల్ట్ అప్ ఏరియాకు అనుమతులు ఇవ్వడం జరిగింది. 2025లో, హెచ్ఎండిఎ మొత్తం 3,677 కొత్త దరఖాస్తులను స్వీకరించిందని వీటిలో బహుళ అంతస్తుల భవనాల (ఎంఎస్బి) అనుమతులు, ఓపెన్ ప్లాట్‌లతో లేఅవుట్, గృహాలతో లేఅవుట్, భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. వాటిలో 2,887 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేసి 79 శాతం ఆమోద రేటును సాధించమని ఆయన వివరించారు. 2024లో 3,209 కొత్త దరఖాస్తులలో 1,216 అనుమతులు ఇచ్చి 38 శాతం ఆమోదం రేటు సాధించమని అన్నారు. 2023లో కొత్త దరఖాస్తులకు అనుమతులను ఇవ్వడంలో 58 శాతం ఆమోద రేటు నమోదయ్యిందని ఆయన చెప్పారు. 2023 ముందు కన్నా ఇప్పుడు అనుమతులు మంజూరు చేయడంలో గణనీయమైన వేగాన్ని సాధించామని తెలిపారు. నిర్మాణదారులకు, ప్రజలకు తమ సంస్థ ఒక నమ్మకాన్ని కలిగించడంతో వారిలో సానుకూల స్పందన వస్తోందని ఆయన తెలిపారు. నిర్దిష్ట కాలపరిమితిలో వివిధ భవనాలు, లేఔట్ లు, లేఔట్ గృహాలు, బహుళ అంతస్తుల భవనాలకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో కూడా హెచ్ఎండిఏ ఉన్నత ఫలితాలను సాధించిందని సర్ఫరాజ్ అహ్మద్ వెల్లడించారు. 2025 జనవరి నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో మొత్తం 6,079 ఫైళ్ళు పరిష్కారం అయ్యాయని, ఇది 2024తో పోలిస్తే 49 శాతం మరియు 2023తో పోలిస్తే 36 శాతం అధికం అని ఆయన వెల్లడించారు. ఈ గణాంకాలు హెచ్ఎండిఏ నిబద్ధతను ప్రతిబింబిస్తాయని ఇది పౌరులు, నిర్మాణదారులు మరియు పెట్టుబడిదారుల కోసం విశ్వసనీయమైన వాతావరణాన్ని ఏర్పరుస్తోందని ఆయన తెలిపారు. మొత్తం ఈ విజయగాధ లో కీలకమైనది ఫైళ్ళను త్వరితగతిన పరిష్కరించడంలో ఒక పద్ధతి ప్రకారం నిర్వహిస్తున్న విధానం. ఎప్పటికప్పుడు పరిశీలన, ఇందుకు సంబంధించి ప్రతి అధికారిని జవాబుదారీ చేయడం, కమిషనర్ స్థాయిలో రోజువారీ వాటిని సమీక్షించడం దీనిలో ముఖ్యమైన అంశాలు. మొత్తం పెండింగ్ ఫైళ్ళను ఒక నిర్దిష్ట కాలపరమితి ప్రకారం విభజించి వాటిని పరిశీలించే యంత్రాంగాన్ని అభివృద్ధి చేశారు. 60 రోజులకు పైగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు, 30 నుండి 60 రోజులుగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు, 30 రోజుల లోపు పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు, వారం రోజులుగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు గా మొత్తం ఫైళ్ళను విభజించుకుని, ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించే విధానాన్ని అమలు చేస్తోంది హెచ్ఎండిఏ.

# పొరగడ్ల పోకట



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 21(క్రైమ్ మిర్రర్):** పొద్దు బారిఎక్కినాక కండ్లు నలుసుకుంటూ ఒళ్ళు ఇరుసుకుంటూ రేతిరంత కటం జేసి వచినట్టు మెల్లగా పక్కనుంచి లేసి ఖచ్చిరూకు పోయి రానిపోనీ పొంకనాలు కొట్టుకుంటూ..పలగరా పుల్లను నమిలి నమిలి ఉమ్మేస్తూ తాళ్లలో ఎదో పడి పోతునట్టు గబా గబా వచ్చి మీద మీద ముఖం కడిగి అరువు అరువు అంటూ నాలుగు ముద్దులు గొంతులో వేసి తప్పిపాయె తప్పిపాయె అన్నట్టు కాళ్ళ జోడు వేసుకొని తాటిచెట్టు కింద వాలుతారు.రేఖా మీద రేఖా పట్టి మైకంలో తెలుతారు నడుస్తూ నడుస్తూ తుల్లుకుంటూ ఇంటికి చేరి అట్టే మంచంపై నడుం వాలుస్తూ మూస్తూ తెరుస్తూ తెలియని లోకంలో చకరులు కొడతారు పొద్దంత వాలినక అవ్వలిస్తూ లేసి ఎం కూరనే ఇది నీ అ.... అంటూ చురకలేస్తూ సగం తిని సగం పారేసి అరె మామ ఫుల్ బాటిల్ పట్టుకొని చిక్కన్ ఫ్రై తీసుకొని రా రా... మన స్పాట్ కు,కుమ్ముదాం గుద్దవలుగా తాగుద్దాం పొట్టోని పొడుగోన్ని కూడా తొలక రా రా..అని బయటికి వెళ్ళితే.. రేతరి 12 గంటల గాని ఇంటికి చేరేదిలేదు తాగి తందనలు ఆడి వస్తూ వస్తూ గొడవలు పెట్టుకొని రాకుంటే చాలు అన్నట్టు కన్నోళ్ళ ఎదురు చూపులు. ఏ ఖ్యం తెస్తారో అని పెడబెబ్బలు. తాగినోడు నిమ్మలగ్గా వుంటాడడా అంటే అది లేదు నిద్రపోరు నిద్రపోనియ్యారు కన్నోళ్ళకు ఆసరా అవుతాడా అంటే అది లేదు నెలలో ఐదు ఆరు రోజులు చేస్తే అదే మా ఎక్కువ తెచ్చిన పైకం తాగుడుకు తందనలకే ఇంకా ఏడ ఐతది ఎట్టా ఐతది ఈ తాగుడు సల్లగుండా ...ఈ తాగుడు మైకంలో చిన్న చితక పెద్ద పేద తేడా లేకుండా తాగి తాగి సోమరులుగా తయ్యారు అవుతారు తప్పతాగి అన్యాయలకు అక్రమాలకు హత్యాచారాలకు పాల్పడుతారు పైగా ప్రాణాలు కొలిపోతుతారు జీవితాలే బలి చేసుకుంటున్నారు మైనర్ అమ్మాయిల జోలికి వెళ్తే పోక్స్ కింద 20 యేండ్లు జైలు. 18 ఏళ్లు నిండకుండా వాహనాలు నడిపి యాక్సిడెంట్ చేస్తే జైలు జైరిమానా క్షణికావేషంలో చేయనిరానివి ఎన్నో చేస్తూరు చూడకూడనివి ఎన్నో చేస్తున్నారు దేనికి ఈ మితిమీరిన తాగుడు,ఎందుకు ఈ పొరగడ్లకు తాగుడు....?? తాగుడు ఒక వ్యసనం లాభం కంటే నష్టాలే ఎక్కువ సుఖం కంటే కష్టాలే ఎక్కువ జీవితాలను కూలిపోవడం తప్ప నిలబెట్టేది కాదు ఈ ప్రభుత్వాలు అనుమతి ఇస్తూపోతుంటే ఆదాయం ఎం గాని హత్యాచారలే ఎక్కువ అనర్ధాలే ఎక్కువ బాలు కత్తుల

# ఒకే రోజు 9 మందిని కరిచిన పిచ్చి కుక్క భయం గుప్పెట్లో ఊరి జనం





**క్రైమ్ మిర్రర్ షాబాద్:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో ఈ నెల శనివారం 18 తేదీ రోజున మధ్యాహ్నం సమయంలో ఒక పిచ్చికుక్క స్వైర విహారం చేసింది దొరికిన వాళ్ళని దొరికిన విధంగా ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా కరవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు కుక్కల చూస్తేనే భయభ్రాంతులకు గురవుతున్నారు.

**వివరాల్లోకి వెళితే.....**

ఈనెల శనివారం 18 తారీకున మధ్యాహ్నం సమయంలో అందరూ పొలాలకు వెళ్లడం జరిగింది ఇంటిదగ్గర ముసలి వాళ్లు చిన్న పిల్లలు ఉన్న సమయంలో ఒక పిచ్చికుక్క ఊరంతా తిరుగుతూ దొరికిన వాళ్ళను దొరికినట్టుగా కరవడం జరిగింది. ముందుగా ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ గా ఉన్న ఒక పదకొండు సంవత్సరాల అమ్ములును ఇంట్లో ఉన్న సమయంలో పిచ్చికుక్క డైరెక్ట్ గా ఇంట్లోకి వెళ్లి కాలుకు కలవడం జరిగింది అక్కడే వాళ్ళ నాన్న పేరలసిస్ వ్యాధితో ఉన్న అతను అరవడంతో కరిచి వెళ్లిపోవడం జరిగింది అక్కడి నుంచి అది వెళుతున్న క్రమంలో ఎవరు దొరికితే వాళ్లని కరుచుకుంటూ వెళ్లిందని గ్రామస్తులు తెలుపుతున్నారు.

**ముఖ్యంగా కుక్క కరిచిన వ్యక్తులు.**

వడ్ల అమ్ములు 11 సంవత్సరాల (ఫిజికల్లీ మెంటల్లీ హ్యాండీక్యాప్డ్) పాప ,మంగలి విట్టలయ్య,గడ్డమీది లలిత,బొబ్బని అంతమ్మ,బాస సత్యమ్మ, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మరి కొంత మంది కరవడం జరిగింది. కరిచిన వాళ్ళు వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లారు కానీ అక్కడ వారు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళమని చెప్పడం తో చేవెళ్ల లోని ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లి అక్కడ కుక్క కాటుకు సంబంధించిన ఇంజక్షన్లను తీయించుకోవడం జరిగింది. అక్కడి నుంచి కొంతమందిని ఉస్మానియా ఆస్పత్రికి వెళ్ళినారు. కరిచి మూడు రోజులు అవుతున్న ఒక్క అధికారి కానీ ఒక్క నాయకుడు కానీ వచ్చి పరమార్శించిన పాపాన పోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఒకేరోజు ఒక పిచ్చికుక్క తొమ్మిది మందిని కరిచిన ఇప్పటివరకు రాలేరని కనీసం గ్రామంలో ఉన్న పంచాయతీ సెక్రెటరీ కానీ, ఆశా వర్కర్ కానీ, ఏఎన్ఎం కానీ ఏం జరిగిందని అడిగిన పాపాన పోలేదని ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రాలలో వీధి కుక్కలు చిన్నపిల్లలను పిక్కు తింటున్నాయి ఎవరు పడితే వాళ్లను కరుస్తున్న నేపథ్యంలో అధికారులు స్పందించి వాటిని అదుపు చేయాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి ఎంపీడీవో



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో జలంధర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అర్హత ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మార్వో ఆఫీస్ ని తనిఖీ చేసిన కలెక్టర్





**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఏదుళ్ళగూడెం, మాందాపురం, అక్కంపల్లి, నా తాళ్లగూడెం, గ్రామాలలో ఐకెపి సెంటర్లలో ని వరి ధాన్యాన్ని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తనిఖీ చేసి నాణ్యత ప్రమాణాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేసి వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు, ధాన్యం కొనుగోలు ఎంత ముఖ్యమో రైతులకు వారి అకౌంట్లో డబ్బులు పడడం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయన్ని సందర్శించి రికార్డులు పరిశీలన చేసి పెండింగ్ లో ఉన్నటువంటి సమస్యను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తు పనులు

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):**చింతకొండపల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాల ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది. రోడ్డు మార్గంలో ప్రయాణానికి ఇబ్బందికరంగా ఉండటం దృష్టిలో పెట్టుకొని మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనేమోని మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ నేత ఆల్లు శ్రీధర్ రెడ్డి తమ సొంత నిధులు వెచ్చించి జెసిబి తో మట్టిని పోయించి గుంతల మయంగా మారిన రహదారిని బాగు చేయించారు. రోడ్డు గుంతల మయంగా మారడంతో అఫ్జల్ గంజ్ నుండి బాలనగర్ మండలం పెద్ద రేవల్లే వెళ్లే ఆర్టీసీ బస్సు రావడంలేదని, దీనితో ప్రయాణికులు ఇబ్బందుల గురవుతున్నారని తెలిపారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉమ్మారి రాజు,బైకని మల్లేష్,లింగం యాదవ్, జంగయ్యా యాదవ్,పల్లెమోని పండు ముదిరాజ్,సూజీవనరెడ్డి శ్రీనుయాదవ్ పాల్గొన్నారు.


# 8వ వార్డు మహిళల ఆధ్వర్యంలో బొమ్మల కొలువు

**భువనగిరి, అక్టోబర్ 21(క్రైమ్ మిర్రర్):** ఆధ్యాత్మికత చాటే దీపావళి పండుగ సందర్భంగా భువనగిరి పట్టణంలోని 8 వార్డు జంపుఖాన గూడెం కాలనీలో ప్రాంత మహిళల ఆధ్వర్యంలో బొమ్మలకొలువు నిర్వహించారు ఈ బొమ్మల కొలువు లో సమాజం కోసం కొన్ని అవగాహన కల్పించే విధంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ కౌన్సిలర్ పంగారెక్క స్వామి పాల్గొని సమాజానికి అవసరమైన కొన్ని అంశాలను మా వార్డు మహిళలు బొమ్మల కొలువు ఏర్పాటు చేసి సమాజ శ్రేయస్సు కు పాటుపడటం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం దీపావళి సందర్భంగా పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబితా గోపాల్, కొలుపుల అమరేందర్, మాజీ జిల్లా రైతు సమాన్వయ కమిటీ ప్రసిడెంట్ కొలుపుల విజయికుమార్,రజిత విజయలక్ష్మి, పావని,అంజమ్మ, లక్ష్మి, అనిత, శ్రీలత, పోషాలు, చంద్రిక,ఎల్లమ్మ,రాధా, సరస్వతీ, మొగ్గలక్ష్మి, కలమ్మ, పుష్ప,వార్డు మహిళలు ప్రజలు పాల్గొన్నారు



# ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండే ఒకే ఒక్కడు పోలీస్






**కూకట్ పల్లి, అక్టోబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండే ఒకే ఒక్కడు.. పోలీస్. ప్రపంచమంతా నిద్రలో ఉంటే వీరు శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించిన పోలీసు అమరవీరులు ఎందరో...ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపిం చడం మనందరి బాధ్యత. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం. అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల దినం. గతంలో ప్రపంచాన్ని అంతా అతలాకుతలం చేసిన కరోనా, గత్తర కాలంలో పోలీసుల సేవలు మరువలేం. మన కాళ్లు బయటకు రాకుండా.. నిత్యం శ్రమిస్తూ అనేక మంది ఆ మహమ్మారి కరోనా కాటుకు బలైనారు. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. ప్రతి ఒక్కరూ ప్రతీ అవసరానికీ సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. నిద్రాహారాలు మాని డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే. సమయపాలన లేని విధులు, పై అధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు.. ఇలా ఎన్నోసమస్యలను ఎదుర్కొంటున్నారు. అనేక సమస్యలు, ఒత్తిడులు ఎన్ని ఎదురైనా సమాజమనే కుటుంబాన్ని రక్షించడానికి నిరంతరం సూర్యునిలా కృషి చేస్తున్న పోలీసులకు కృతజ్ఞతలు. వారిని గౌరవించడం మనందరి బాధ్యత.

# నిరుపేదలకు బస్తీ ధావఖానాలను అందుబాటులోకి తెచ్చింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ

- ప్రస్తుతం బస్తీ దవాఖానాలో ప్రజలకు కావలసిన మందులు అందుబాటులోకి లేవు
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**కూకట్ పల్లి, అక్టోబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు బస్తీ దావఖానాలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందుబాటులోకి తెచ్చారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ జనతానగర్ లోని బస్తీ దవాఖానాను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. బస్తీ దవాఖానాలో ప్రజలకు కావాల్సిన మందులు అందుబాటులో లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగులకు జీతాలు కూడా సక్రమంగా అందడం లేదని, వెంటనే ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో కావాల్సినవి అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందుబాటులోకి బస్తీ దవాఖానాలు తీసుకొచ్చారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా గాలికి వదిలేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పై ఉన్న చిత్తశుద్ధి ఏంటో కళ్ళకు కట్టినట్లు కనబడుతుందని, ఇప్పటికైనా మేల్కొని నిరుపేదలకు ఉపయోగపడే బస్తీ దవాఖానాలు విషయంలో సరైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు, అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శంకర్ పల్లి మాజీ ఉప సర్పంచ్ సాత ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు సాత ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ కాశెట్టి చంద్ర మెహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకున్నారు. నాయకులు రఘునందన్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్,అస్లాం, కాంత్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## ఈయల్వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యుడు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన

ఈయల్వి భాస్కర్ ఫౌండేషన్



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 21(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల లచ్చమ్మ గూడెం గ్రామానికి చెందిన ఈయల్వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యుడు పున్న వెంకటేష్ తండ్రి పున్న నర్సింహా మరణించడు విషయం తెలుసుకున్న ఈయల్వి భాస్కర్ సూచన మేరకు ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ పున్న వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈయల్వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి 18 నెలల చిన్నారి



**క్రైమ్ మిర్రర్ షాబాద్:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో ని బోడం పహాడ్ గ్రామంలో 18 నెలల చిన్నారి నీటి సంపులో పడి మృతి చెందింది తన తల్లి దండ్రులు కులిపనికి వెళ్ళినారు తమ పాపని తన తల్లి (మల్లేష్ వాళ్ళ అమ్మ) నాన్నమ్మ దగ్గర ఉంచి కూలి పనికి వెళ్ళిన సమయంలో తన పక్కింటి వాళ్ళు కొత్తగా ఇల్లు కడుతున్న క్రమంలో నీటి సంపును తీయడం జరిగింది పాప ఆడుకుంటూ నేటి సంపులో పడి మృతి చెందింది ఈ విషయం గమనించిన పక్కింటి వాళ్ళు వెళ్లి చూడగా నీటి సంపులో పాప కనిపించడంతో వెంటనే తల్లిదండ్రులకు మరియు పోలీసులకు ఫోన్ చేసి చెప్పడంతో వాళ్ళు వచ్చిన తర్వాత సంపులో నుంచి పాపను తీయడం జరిగింది పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాగంటి సునీత గోపీనాథ్ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలి

మాజీ మంత్రి హరీష్ రావు,కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, అక్టోబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని, మాజీ మంత్రి హరీష్ రావు, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా మాగంటి సునీత గోపీనాథ్ గెలిపే లక్ష్యంగా మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో ఎర్రగడ్డ డివిజన్ కు సంబంధించి పరిశీలకులు ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఒంటేరు ప్రతాపరెడ్డి, ఆదర్శ్ రెడ్డి, రాజ నర్స్, కోఆర్డినేటర్ సతీష్ అరోరాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలు సమీపిస్తున్న వేళ జూబ్లీహిల్స్ లో అత్యధికంగా నిరుపేదల నివసిస్తున్న నేపథ్యంలో



గత పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో ప్రతి ఇంటికి కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు అందాయి అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంత విధ్వంసం జరిగిందో ప్రజలకు తెలుస్తుందని ఇవన్నీ కూడా ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్లి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం: బెల్లంపల్లి ఏసీపి

**మందమర్రి టౌన్ అక్టోబర్ 21 క్రైమ్ మిర్రర్:** మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో అమరవీరుల స్తూపం వద్ద అక్టోబర్ 21నాడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని మంగళవారం ఏసిపి రవి కుమార్ పోలీస్ అధికారులతో కలసి అమరవీరుల స్తూపం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు.పోలీసు అమరవీరుల త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని వారి త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.అమరవీరులు అందించిన స్ఫూర్తితోనే ప్రజల భద్రత రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకు ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా సైనికులు హతమార్చారని, వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నామని తెలిపారు.విధి నిర్వహణలో ఎన్నో కఠినమైన



సవాళ్లు ఎదురవుతున్నా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు.అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, బెల్లంపల్లి టౌన్ సిఐ శ్రీనివాస్, తాండూరు సిఐ దేవయ్య, సబ్ డివిజన్ ఎస్సైలు, మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

**బాలానగర్, అక్టోబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకుంటూ, ప్రతి ఏటా అక్టోబరు 21న 'పోలీసు అమరవీరుల సంస్మరణ దినం'తో పాటు అక్టోబర్ 21 నుంచి 31 వరకు 'పోలీసు వారోత్సవాలు' నిర్వహిస్తారు. ఇందులో భాగంగా, బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు సీఐ నర్సింహా రాజు తెలిపారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ వారోత్సవాలను బుధవారం బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ ప్రారంభించనున్నట్లు, ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, అలాగే రక్తదాన శిబిరం వంటి కార్యక్రమాలు ఉంటాయని సీఐ తెలిపారు. విధి నిర్వహణలో అసువులు బాసిన వీరుల సేవలు, త్యాగాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల ముఖ్య లక్ష్యం అని ఆయన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వారోత్సవాలలో ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐ నర్సింహా రాజు పిలుపునిచ్చారు.



# పేదల ఇల్లు కూల్చడం ఆగాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలి

కూలుస్తారా..? రేవంత్‌రెడ్డి సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు కటింగ్ మాస్టర్ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లకు రిబ్బన్ కట్ చేసుకుంటూ తిరుగుతున్నారు. రంగనాథ్ నేను అడుగుతున్నా హైడ్రాలో పొంగులేటి ఇల్లు కనిపించడం లేదా..? రేవంత్‌రెడ్డి తమ్ముని ఇల్లు కనిపించడం లేదా..? పేదోళ్ల ఇళ్లు మాత్రమే కనిపిస్తున్నాయా అన్నారు. నది పేరేమో పెద్దోళ్లకేమో ఖుషి పేదల బతుకులు ఏమో మసి ఇదే రేవంత్‌రెడ్డి కసి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్షాకోట్‌లో హైడ్రా మూసీ బాధితులతో దీపావళి పండుగలోమాజీ మంత్రి హరీష్‌రావు, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోజు హైదర్షాకోట్ అక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు తెలంగాణ భవన్‌కి వచ్చి మాకు అండగా ఉండాలని కోరారన్నారు. మీ కష్టాల్లో అండగా ఉన్నది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. మీకు ధైర్యాన్ని ఇచ్చింది, మీకు కొండంత అండగా ఉన్నది బీఆర్ఎస్ పార్టీ ఒక్కటే అన్నారు. ప్రభుత్వం అనేది ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవాలి, దురదృష్టం ఏమిటంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుందన్నారు. ఎప్పుడు ఎవరిమీద ప్రభుత్వం పడుతుందో, ఎవరి ఇళ్లు కూలుస్తుందో తెలియడం లేదని అడ్డగోలు నిర్ణయాలతో ప్రజల ఉసురు పోసుకుంటుంది అన్నారు. బ్యాంకుల్లో అప్పు తెచ్చి ఒక్కొక్క రూపాయి కూడగట్టుకుని ఇల్లు కట్టుకున్నారు. అడ్డదారుల్లో అందలం ఎక్కిన రేవంత్‌రెడ్డికి ఆ బాధ ఎలా తెలుస్తుందన్నారు. చిరు ఉద్యోగులు, ప్రభుత్వ ఉదీఓ్యగులు పైసా పైసా కూడగట్టి జీవితమంతా కష్టపడి నిర్మించుకున్న ఇళ్లు కూలుస్తారా బడా పారిశ్రామికవేత్తల కోసం పేదల బతుకులు కూలుస్తారా అని ప్రశ్నించారు. ఏ రోజు కూడా కేసీఆర్ పేదలని ఇబ్బంది పెట్టలేదన్నారు. కేసీఆర్ జీవో 59,58 తెచ్చిపేద ప్రజలకు పట్టాలు ఇచ్చి గూడు కట్టించిందన్నారు. హైదరాబాద్‌లో కేసీఆర్ లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇల్లులు కట్టించాడన్నారు. రేవంత్‌రెడ్డి ఒక ఇల్లు కట్టలేదు కానీ లక్ష ఇళ్లను కూల్చాడన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు కట్టింగ్ మాస్టర్ అని అన్నారు. కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్‌లకు రిబ్బన్ కట్ చేసుకుంటూ తిరుగుతున్నాడన్నారు. కేసీర్ వేసిన రోడ్లకు రిబ్బన్ కట్ చేసుకుంటూ తిరుగుతన్నాడని కేసిఆర్ చేసిన మంచి సంక్షేమ పథకాలకు కటింగ్ పెట్టాడన్నారు. గవర్నమెంట్ స్కూళ్లలో కేసీఆర్ బ్రేక్‌పాస్ట్ పథకాన్ని కట్ చేశాడన్నారు. కేసిఆర్ కిట్లు, కేసిఆర్ న్యూట్రిషన్ కిట్లు, బతుకమ్మ చీరలకు రేవంత్‌రెడ్డి కట్టింగ్ పెట్టాడన్నారు. హైడ్రా అనేది అందరికీ సమానంగా ఉండాలి రేవంత్‌రెడ్డి తమ్ముళ్లకి, పొంగులేటికి ఒక న్యాయమా అని ప్రశ్నించారు. దీపావళి పండుగ పూట మీ దగ్గరికి వచ్చింది కష్టాల్లోనే కాదు, పండుగల్లో కూడా మేము మీతో ఉంటామని చెప్పడానికి అని అన్నారు. మీ ఆపదలో ఉంటాం మీ పండుగల్లో ఉంటాం బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా



ఉంటుందన్నారు. నది పేరేమో మూసీ పెదోళ్లకేమో కుషి పేదల బతుకులు ఏమో మసి ఇదే రేవంత్‌రెడ్డి కసి అని అన్నారు. మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇళ్లు కూలగొట్టడ దుర్మార్గం అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి మల్లన్న సాగర్ నుంచి మూసీకి స్వచ్ఛమైన గోదావరి నీళ్లు పారించేందుకు ప్రణాళిక చేశారన్నారు. మూసీని ప్రక్షాళన చెయ్ అంటే కాలనీ పేదల ఇళ్లు కూల్చడం ఎందుకు అన్నారు. నేను రియల్ ఎస్టేట్ నుంచి వచ్చిన నాకు తెలిసినంత రియల్ ఎస్టేట్ ఎవరికి తెలువదంటాడు, నీ రియల్ ఎస్టేట్ తెలివితేటలు బిల్డర్లకు లాభం పేదలకు నష్టం చేస్తున్నాయన్నారు. గోదావరి నీళ్లను తెచ్చే ప్రణాళికను సిద్ధం చేస్తాం ఎస్టీపీలను నిర్మించాం, మూసీ పరివాహక ప్రాంతాల పర్జలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. మూసీలో ఖాళీ ప్రాంతాల్లో అభివద్ధి చేయి పేదల ఇళ్లు కూల్చొద్దు, ప్రభుత్వానికి నెలనెలా టాక్స్ కట్టారు, నల్లా బిల్లులు కట్టారు, కరెంటు బిల్లులు కడుతున్నారన్నారు. ప్రజలను ఇబ్బందులు పెట్టిన నరకాసురుడిని వధిస్తే దీపావళి చేసుకుంటాం ఈ రోజు మనకి నయా నరకాసురుడు వచ్చాడు నయా నరకాసురుడు హైడ్రా పేరిట ఇల్లులు కూలుస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాడన్నారు. నరకాసురుడి పీడ విరగడైనప్పుడే తెలంగాణకు నిజమైన దీపావళి అన్నారు. జూబ్లిహిల్స్‌లో మాగంటి గోపినాథ్ చనిపోతే ఉప ఎన్నిక వచ్చింది అక్కడ ఉండే మీ బంధువులు, మిత్రులకు చెప్పండి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఇళ్లు కూలగొట్టి ఇండ్లుకు నెంబర్ వేస్తే మీరునిద్రలేని రాత్రులు గడిపారని ఎంత దుఖం అనుభవించారో జూబ్లిహిల్స్‌లో మీ బంధువులకు, మిత్రులకు చెప్పాలన్నారు. పేదల ఇళ్లు కూల్చడం ఆగాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మిమ్మల్ని ఎంత ఇబ్బంది పెట్టిందో జూబ్లిహిల్స్ ప్రజలకు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు నాగరాజు, జనరల్ సెక్రెటరీ రాముడు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంగని రవికుమార్, నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మూసీ పరివాహక ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.



# పండుగ పూట... టైం పాస్ గాక...

**హైడ్ర పేరును వాడుకోని రాజకీయాలు మానుకోవాలి**

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొప్పుల హరీష్‌గౌడ్**



**గండిపేట(క్రైం మిర్రర్):** పండుగ పూట... టైం పాస్ గాక...హైడ్ర పేరును వాడుకోని రాజకీయాలు మానుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొప్పుల హరీష్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ మూసినది సుందరీకరణ పేరుతో పేదల ఇల్లు కూల్చడం అనేది బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలో కాదు.. కదా ,ఎక్కడ జరగలేదు అన్నారు. కేవలం మూసి బఫర్ జోన్ లో ఉన్న వారి శ్రేయస్సు కోసం మాత్రమే వారిని అక్కడ నుంచి తరలించడం జరిగిందన్నారు. దానికి ప్రత్యక్ష ఉదాహరణ ఇటీవల సంభవించిన మూసీ నది వరదలు అన్నారు. ఒకవైపు మూసి ఉధృతంగా ప్రవహించి పేదల ఇల్లు కొట్టుకుపోతుంటే ప్రతిపక్షాలకు కనబడడం లేదు ప్రతిపక్షాలు చేస్తున్నది కేవలం పొలిటికల్ డ్రామా, రాజకీయమనుగడ కోసం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి హైడ్రా పేరును వాడుకొని దానికి పేదల ఇల్లు కూల్చడం అనే పేరు పెట్టడం సిగ్గుచేటు అన్నారు. ఇంతవరకు బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలో మూసినది సుందరికరణ పేరుతో ఏ ఒక్క ఇల్లు కూడా కూల్చడం జరగలేదు. ఇదంతా కేవలం టైంపాస్ మాత్రమే ఇదివరకే కార్పొరేషన్ పరిధిలో టిఆర్ఎస్ నాయకులు పర్యటించి హంగామా చేయడం జరిగింది. కానీ కార్పొరేషన్ లో ఎటువంటి కూల్చివేతలు మూసినది సుందరీ కరణ పేరుతో జరగలేదు అన్నారు. ఒకవేళ సుంద్రీకరణ పేరుతో ఏదైనా అభివృద్ధి పనులు జరిగితే ముందుగానే ప్రజలకు సూచించి చేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాలు వారి మనుగడ కోసం ఇటువంటి కార్యక్రమాలు చేయడం సహజమే. దయచేసి ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు గురి కాకుండా ఆనందంగా దీపావళి పండుగ జరుపుకోవాలని ,కాంగ్రెస్ పార్టీ తెలియజేస్తుందన్నారు.

# మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం అమావాస్య సందర్భంగా అన్నప్రసాద సేవ మధ్యాహ్నం 12 గంటల నుంచి వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ప్రాంతంలో నిర్వహించారు. గత రెండు సంవత్సరాల నుంచి అమావాస్య అన్నప్రసాద సపేవ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఓలం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# పత్తి రైతులను ఆదుకునేందుకు పటిష్ట కార్యాచరణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

తిరుమలయపాలెం మండలం గోల్ తండాలో ఏర్పాటు చేసిన సీసీఐ సెంటర్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) అక్టోబర్ 21:** పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రివర్యులు, తిరుమలాయపాలెం మండలం గోల్ తండ గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీ బాయి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజన్ 2025లో మొట్టమొదటి సిసిఐ కేంద్రం పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండలంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత సీజన్ లో అతి భారీ వర్షాలు పడిన కారణంగా రైతులకు దిగుబడి తగ్గిపోయిందని అన్నారు. పత్తి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిసిఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. రైతులకు పత్తి పై మద్దతు ధర గిట్టుబాటు అవడం లేదని, దీనిపై పత్తి పంట మద్దతు ధర పెంచాలని రాబోయే పార్లమెంటు సెషన్ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో సమన్వయం చేసుకుంటూ పత్తికి మద్దతు ధర పెంచే విషయం చర్చను లేవదీసి, పత్తి మద్దతు ధర పెంపుకు కృషి చేస్తామని అన్నారు. తేమ పేరుతో రైతులను అనవసరంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తే ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సిసిఐ కేంద్రం వద్ద వచ్చే అభ్యంతరాలను పరిష్కరించేందుకు స్థానిక వ్యవసాయ రెవెన్యూ, పోలీస్ అధికారులతో కమిటీ ఏర్పాటు



చేశామని అన్నారు. రైతులకు ఎవరైనా అన్యాయం చేయాలని చూస్తే స్థానిక కమిటీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రతి వ్యవసాయ అధికారి వద్ద తేమ యంత్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. రైతుల పొలాల వద్ద తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని, ఇంటి వద్దే ఆన్ లైన్ లో స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే దానిపై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి వ్యవసాయ అధికారులకు సూచించారు. పత్తి రైతులకు నష్టం చేయాలని ఏ అధికారి ప్రయత్నించిన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బి. రాజశేఖర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# బాబుల్‌రెడినగర్‌లోని పోచమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

ముఖ్యఅతిథిగా హాజరైన మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్

**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్ పరిధిలోని పోచమ్మ దేవాలయంలో అన్నప్రసాదాన్ని దాతల సహకారంతో మొదలుపెట్టి రెండు సంవత్సరాలు పూర్కె_న సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ హజరై అన్నప్రసాదంలో పాల్గొని భక్తులకు కొలిచే వారికి కొంగు బంగారంగా నిలిచిన పోచమ్మ తల్లి చుట్టు పక్కల ప్రాంతాల నుంచి తండోప తండాలుగా వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులు అమ్మవారికి పసుపుకుంకుమలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ పూజల్లో ఉమ్మడి దేవాలయ కమిటీ అధ్యక్షుడు సెంట్రింగ్ శంకర్, మల్లేష్ మల్లు, ఆవుల కష్ణ, బాయికాడి అంజి,



మొగిలి శ్రీశైలం, గుండప్ప, రాజ్‌కుమార్, మహేష్, గడ్డమీది కిష్టప్ప, పోతరాజు మల్లేష్, భాగ్యమ్మ, సత్యకుమారి, మహేశ్వరి, రఘు కురుమప్ప, సాయి, ఉప్పరి వాసుదేవ్, ఉప్పరి రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కోకాపేట్‌లో ఘనంగా సదర్ వేడుకలు

**గండిపేట(క్రైం మిర్రర్):** కోకాపేట్ గొల్లగూడెం పోచమ్మ బస్తీ శ్రీ మల్లికార్జున యాదవ సంఘం, శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో సదర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భిక్షపతియాదవ్, అంకె ఆంజనేయులుయాదవ్, దాసరి చిన్న, చంద్రయ్యయాదవ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ముంగిజైపాల్‌రెడ్డి, గండిపేట్ మండల అధ్యక్షులు క్యాతం అశోక్‌యాదవ్, గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్‌ముదిరాజ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు ఆదిత్య రెడ్డి, దుర్గేష్‌యాదవ్, విజయ్‌బాబు, శివారెడ్డి, దాసరి సాయిలుయాదవ్, బల్ల కృష్ణయాదవ్, గుంటి కృష్ణయాదవ్, గుంటి సుధాకర్‌యాదవ్, గుంటి సురేష్, బల్ల సురేష్, బల్ల కుమార్‌యాదవ్, దాసరి



సుధాకర్‌యాదవ్, మండే చంద్రయాదవ్, మహిపాల్‌యాదవ్, ఆరికే రవియాదవ్, దాసరి సుధాకర్‌యాదవ్, మండే చంద్రయాదవ్, గుంటి శ్రీనివాస్‌యాదవ్, రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అందెల శ్రీరాములుకు పితృవియోగం.. ప్రజా ప్రతినిధుల సంతాపం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములుకు పితృవియోగం కలిగింది. అందెల శ్రీరాములు తండ్రి అందెల ఆగమయ్య పార్థివ దేహానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, మాజీ రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు హాజరై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు శ్రీరాములు కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

# సెంట్రింగ్ యూనియన్ భవనానికి ఆర్థిక సహాయం లక్ష రూపాయలు అందజేత

- ఇద్దరూ గుత్తేదారులు గద్దె యాదగిరి నేత, యం. రమేష్ లు కలిసి
- తమ వంతుగా చెరో 50వేల చొప్పున లక్షరూపాయలను అందజేశారు....

**గండిపేట(క్రైం మిర్రర్):** సెంట్రింగ్ యూనియన్ భవనానికి ప్రతి గుత్తేదారు ఆర్థిక సహాయంతో పాటు సేవ కార్యక్రమాలలో సహకరించాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు అడికె మల్లేష్ పేర్కొన్నారు. మంగళవారం సెంట్రింగ్ కార్యాలయంలో అమావాస్య సమావేశం నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడు అడికె మల్లేష్ మాట్లాడుతూ..టీఎన్జీవోస్ కాలనీలో నిర్మిస్తున్న సెంట్రింగ్ యూనియన్ కార్యాలయం నిర్మాణానికి సుమారు 20 లక్షల రూపాయలు నిధులు అవసరమని అన్నారు. యూనియన్‌లో సుమారు 100 మంది సభ్యులు ఉన్నప్పటికి ప్రతి ఒక్కరు తోచిన ఆర్థిక సహాయం చేయాలని కోరారు. కార్యాలయంలో చిట్టీల రూపంలో వచ్చిన ఆదాయాన్ని కార్యాలయం నిర్మాణానికి ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఇద్దరు గుత్తేదారుల యం రమేష్ మరో గుత్తేదారు గద్దె యాదగిరిలు ఇద్దరు కలిసి తమ వంతుగా చెరో 50వేల చొప్పున లక్షరూపాయలను అధ్యక్షుడు అడికె మల్లేష్‌కు అందజేశారు. అందరి సహకారాలతో తొందరలోనే నిర్మాణం పూర్తి చేస్తామని అధ్యక్షులు అన్నారు. నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన వారిని అ్యధ్యక్షులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అడికె మల్లేష్ ,ఉపాధ్యక్షులు ఎస్ శంకరయ్య,జాయింట్ సెక్రటరి ఎం దేవప్ప, కోషాధికారి ఎస్ బాల్‌రాజ్ ,ఆర్గనేజింగ్ సెక్రటరి పి అశోక్ ,బి ధన్‌రాజ్ ,ఎ శంకర్ ,యం దర్శన్ ,సిహాద్రి,టి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సదర్ ఉత్సవాలు...

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** ఘనంగా సదరు ఉత్సవాలు ఎలామేలా నరసింహ ఆదివారంలో ఘనంగా జరిగాయి. మాదాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్ లోని సదరు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సదరు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని వాళ్ళు తెలిపారు. మల్లన్న దేవాలయం నుండి మాదాపూర్ ఊరు లో నీ గుడిని దర్శించుకొని అయ్యప్ప సొసైటీలో స్టేజ్ దగ్గర దున్నపోతు కుస్తీ ఆటలో పాల్గొని తప్పకుండా విజయా సాధిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ, ప్రవీణ్,సాయి, భాజ్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి రిపోర్టర్ భుజంగ రెడ్డికి పితృవియోగం.. పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి న్యూస్ రిపోర్టర్ మద్రి భుజంగ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి పరమపదించారని తెలిసి, ఆయన భౌతికకాయానికి ఘన నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గండిపేట(క్రైం మిర్రర్):** రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని కారు ఢీకొట్టడంతో మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హనుమాన్‌నగర్ బస్తీకి చెందిన దినకర్(44) హొటల్‌లో పని చేస్తుంటాడు. పనులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా ఈ వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో దినకర్ తీవ్రగాయాలకు గురైయ్యాడు. స్థానికులు అంబిలెన్స్‌కు సమాచారం అందించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

- జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్
- పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం.
- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివి.
- ఎస్పీ రోహిత్ రాజు.





**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 21:** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం(ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కలెక్టర్ ని ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులతో పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత,ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడూ పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని,శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని, ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులతో పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం. 1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టిన రోజని తెలిపారు. ఈ సమరంలో 10 మంది జవాన్లు అమరులయ్యారని, 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయచిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్‌పిఎఫ్ జవాన్లు,దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు. ఆ రోజు నుండి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం .పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో,సేవాభావంతో పని చేస్తుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివని చెప్పారు. అమర వీరులయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 191 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీ తో పాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేందర్, డిఎస్పీలు చంద్రభాను, రెహమాన్, మల్లయ్యస్వామి, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో మునిగి ఇద్దరు మృతి

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయి ఇద్దరు మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పీరంచెరువు గ్రామంలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం క్వార్టర్స్ సమీపంలో ఉన్న చెరువు వద్దకు యూసుఫ్ బీ(60) ఆమె మనుమరాలు సాబియా(10), అయిషామ్మ(19)లు కలిసి బట్టలు ఉతికేందుకు వెళ్లారు. బట్టలు ఉతుకుతుండగా యూసుఫ్ బీ, ఆమె మనుమరాలు సాబియాలు ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయి ఈత రాక మునిగిపోయారన్నారు. వెంటనే ఆయిషామ్మ అరుచుకుంటూ బయటకి రాగా స్థానికులకు సమాచారం అందించారు. వారు యూసుఫ్ బీ, సాబియాలను బయటకు తీసి చూడగా వారు అప్పటికే మృతి చెందారు. ఈ మేరకు నార్సింగి పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దీపావళి పండుగ రోజు విషాదం

- కారు ఢీకొని రెండేళ్ల బాలుడు మృతి



**గండిపేట(క్రైం మిర్రర్):** దీపావళి పండుగ రోజు ఆ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. టపాసుల కోసం తండ్రి, కొడుకు బైక్‌పై వెళ్ల మార్గం మధ్యలో కారు ఢీకొనడంతో కొడుకు మృతి చెందడంతో పాటు తండ్రికి తీవ్ర గాయాలైయ్యాయి. తిరిగి వస్తుండగా అల్కాపూర్ టౌన్‌షిప్‌లో అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. గండిపేట మండలంలో నివాసం ఉంటున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రవీణ్‌కుమార్ తన టిఎస్09ఈటి2860 నెంబర్ గలకు ఎగిరి రోడ్డుపై పడిపోయారు. అనంతరం కుషాల్ జోయల్ పై నుంచి కారు చక్రాలు వెళ్లాయి. ఈ సంఘటనలో తీవ్ర గాయాలకు గురైన బాలుడిని తండ్రి ఒడిలోకి ఎత్తుకోని ఆసుపత్రికి పరుగులు పెట్టాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.